పత్రికాప్రకటన కాకినాడ, జూలై 11, 2019.

కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించి, వాటిలో ఎంత మేర ఇసుక ఉందనే వివరాలతో కూడిన నివేదికను సంబంధింత శాఖల అధికారులు అందజేయాలని జాయింట్ కలక్టరు లక్ష్మిశ ఆదేశించారు. గురువారంనాడు కాకినాడ కలక్టరేట్ లో జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ లపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లంక, బ్రిడ్జిలంక, కేతవానిలంక రీచ్ లు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన రీచ్‌లను గుర్తించాలన్నారు. గనులశాఖ, రెవెన్యూ ఇరిగేషన్, గ్రౌండ్ వాటరు శాఖల అధికారులు కొత్త ఇసుక రీచ్‌లు గుర్తించి నివేదిక అందజేయాలని జెసి సూచించారు. గృహ నిర్మాణాలు, సి.సి రోడ్లు, పాఠశాల భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాలని గనులశాఖ సహాయ సంచాలకులను జెసి ఆదేశించారు. ఇసుకరీచ్‌లను కేటగిరి వారీ గుర్తించి డిమాండుకు తగ్గ సప్లయి ఉండేలా తగు చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో గనుల శాఖ ఎడి వరప్రసాద్, ఇరిగేషన్ ఎస్.ఇ కృష్ణారావు, మత్స్యశాఖ జెడి వెంకటేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)